VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ అక్టోబర్ 29 మంగళవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 102

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2లో..

## తెలంగాణలో రాజకీయ కలకలం

ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు

జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ




# ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్: రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రస్థాయి కమిషనర్లు, డైరె క్టర్లు, జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ జాబి తాలో ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు ఐఎఫ్ఎస్ అధికా రులను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ టి.కె. శ్రీదేవిని మళ్లీ పుర పాలక శాఖకు పంపారు. ఆమెను కమిషనర్ అండ్ డైరె క్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ)గా బదిలీ చేస్తు న్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) స్పెషల్ కమిషనర్‌గా ఉన్న ఎం. హనుమంతరావును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఐఅండ్‌పీఆర్ బాధ్యతలను రెవెన్యూ జాయింట్ సెక్ర టరీ ఎస్.హరీశ్‌కు అప్పగించారు. ఆయనను ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా బది లీ చేసినప్పటికీ రెవెన్యూ శాఖ జాయింట్ సెక్రటరీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో వెల్లడించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సి.నారాయణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న శశాంకకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. కాగా సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నియమితులైన ఎస్.హరీశ్ సోమవారం ఆన్‌లైన్‌లో బాధ్యతలు స్వీకరించారు.

- సీడీఎంఏగా శ్రీదేవి.. హరీశ్‌కు ఐఅండ్‌పీఆర్
- 11 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఇద్దరికి అదనపు బాధ్యతలు
- రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి.. నల్లగొండ కలెక్టర్‌గా త్రిపాఠీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక
- నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మేడ్చల్ జెడ్పీసీఈవో దిలీప్‌కుమార్
- ఇద్దరు ఐఎఫ్ఎస్ అధికారులు కూడా బదిలీ

# విద్యుత్ ఛార్జీల పెంపులేదు

- రూ.1,200 కోట్ల అదనపు ఆదాయానికి డిస్కంల ప్రతిపాదనలు
- రూ.1,170 కోట్లు ఇస్తామన్న సర్కారు
- గృహాల్లో 800 యూనిట్లు దాటితేనే స్థిరఛార్జీ
- ఆ మొత్తం రూ.10 నుంచి 50కి పెంపు
- ఇళ్ల కనెక్షన్లకు కనీస ఛార్జీ రద్దు
- విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లకు స్థిరఛార్జీ సైతం.. టారిఫ్ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్విద్యుత్ టారిఫ్ ఆర్డర్‌ను విడుదల చేస్తున్న ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావు (మధ్యలో), సభ్యులు మనోహర్‌రాజు, కృష్ణయ్యకరెంటు ఛార్జీలు పెంచాలన్న ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. ఛార్జీల పెంపు ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1200 కోట్ల ఆదాయం పెంచుకుంటామని పంపిణీ సంస్థ (డిస్కం)లు ప్రతిపాదించగా, అందులో రూ.1170 కోట్లు భరిస్తామని సర్కారు తెలిపింది. ఈ క్రమంలో రూ.30 కోట్ల వరకూ మాత్రమే ఛార్జీల సవరణకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) అనుమతించింది. ఛార్జీల పెంపు ప్రతిపాదనలను చాలావరకూ తిరస్కరించినట్లు ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావు స్పష్టం చేశారు. ఈఆర్‌సీ సభ్యులు మనోహర్‌రాజు, కృష్ణయ్యలతో కలిసి ప్రస్తుత ఏడాదికి విద్యుత్ టారిఫ్ ఆర్డర్ ఉత్తర్వులను సోమవారం మండలి కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.

## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు


2లో..

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్మింది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది

రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

2026 కొనసాగనున్న ప్రక్రియ

చివరిసారిగా 2011లో లెక్కలు


2లో..

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ

వదోధర: ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాఠీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ



దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం

మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి

చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

## దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు


ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు

2లో..



## రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి


2లో..

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి ఉగ్రవాది హతం


2లో..

# తెలంగాణలో రాజకీయ కలకలం

**హైదరాబాద్:** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇళ్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మి దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మి దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మిదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కస్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకుతావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఃఎ÷ూ) హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది.హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి.

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి ఉగ్రవాది హతం

**శ్రీనగర్:** జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు.

# వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

**న్యూఢిల్లీ :** దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హెూంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత





రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి.

ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ



ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

## వైసిపి హయాంలో లిక్కర్ మాఫియా

**అనకాపల్లి:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ హయాంలో లిక్కర్ మాఫియాపై మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. నాణ్యతలేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారన్నారు. మద్యం తయారీ కంపెనీ నుంచి అమ్మకాలు వరకు అవినీతి చేసి అడ్డంగా దోచుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో చెల్లెలి ఆస్తి దోచుకున్న దుర్మార్గుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి సీఎంగా పనిచేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున లిక్కర్ మాఫియా జరిగిందని ఆరోపించారు. గతంలో జరిగిన లిక్కర్ మాఫియాపై సీఐడీతో విచారణ జరిపిస్తున్నామన్నారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిలో అనకాపల్లి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై మంత్రి విరుచుకుపడ్డారు. మాజీ కోడిగుడ్డు మంత్రి చేసిన అక్రమాలను వెలికితీసి, చర్యలు తీసుకుంటామని అన్నారు. సూపర్ సిక్స్ లో దశలవారీగా అన్ని పథకాలు అమలు చేస్తామని.. దీపావళికి గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూటమి నాయకులకు తగిన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు. వైసీపీ వాళ్ళు..రుషికొండకు గుండు కొట్టారని.. భూములు నొక్కేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి అత్యంత ఇష్టమైన జిల్లా.. ఉమ్మడి విశాఖ జిల్లా అని తెలిపారు. అనకాపల్లి జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు సహా అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రాబోయే 20 సంవత్సరాల పాటు కూటమి అధికారంలో ఉండేలా పరిపాలన ఉంటుందన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తామన్నారు. అనకాపల్లిలో వంద పడకల ఎన్టీఆర్ వైద్యాలయాన్ని మల్టీ స్పెషాలిటీఆసుపత్రిగా తీర్చి దిద్దుతామని తెలిపారు. మత్స్యకారులు, బీసీ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ÷ూగా.. ఈరోజు ఉదయం రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అనకాపల్లి జిల్లాకు వచ్చారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో తొలిసారి అనకాపల్లి విచ్చేసిన మంత్రి రవీంద్రకు కూటమి నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం అనకాపల్లి టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి రవీంద్ర నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, కొణకాల రామకృష్ణ, కె ఎస్ఎన్ రాజు, పంచకర్ల రమేష్ బాబు , మాజీ మంత్రులు పప్పల చలపతిరావు, దాడి వీరభద్రరావు తదితరులు హాజరయ్యారు.

# 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జాక్సాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు.



# బీడీ "జీవనభృతి" రూ' 4016 ఇవ్వాలి.





## బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్.

## బిఎల్ టీయూ, ఎఐఎఫ్ టియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా.



**వేగుచుక్క న్యూస్, దోమకొండ, అక్టోబర్ 28**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీడి కార్మికులకు రూ" 4016 జీవన భృతి ఇవ్వాలని బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం దోమకొండ మండలం కేంద్రంలో బిఎల్ టీయూ, ఎఐఎఫ్ టియు ఆధ్వర్యంలో బీడి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, ఎఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు వెంకట్ లక్ష్మీ, అనుసూయ మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది బీడి కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి పెంచి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అన్నారు. అందువల్లే కార్మికులు బిఆర్ఎస్ ను ఓటించి, కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని %ష్ట్ర% నిలబెట్టుకోక పోవడం శోచనీయం అన్నారు. గత వారం రోజులుగా కార్మికులు ఆందోళనలు చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం, ప్రభుత్వం పై ఒత్తిడి తేకపోవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవన భృతి పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు, ఏఐఎఫ్ టియూ నాయకులు యం. ఆంజనేయులు, కె. లింగం, నాగరపు ఎల్లయ్య, గంగదర్, నాంపల్లి, శంశు, దుర్గయ్య, యస్. రాంచంద్రం, బుర్రి లింగం, లక్ష్మి నారాయణ, శంకర్, శివాజీ, సిద్దమ్మ, సుజాత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# అవినీతికి తావులేకుండా టీయూ అభివృద్ధి చేయండి.

## - పలు సమస్యలు పరిష్కరించాలని వీసీకి పిడిఎస్ యు వినతి.



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, అక్టోబర్ 28:**

తెలంగాణ యూనివర్సిటీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, అవినీతికి తావులేకుండా చూడాలని పిడిఎస్ యూ ఆద్వర్యంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రో.యాదగిరి రావుకి వినతి పత్రం సోమవారం అందజేశారు.
ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, కబ్జాకు గురవుతున్న యూనివర్సిటీ భూములపై న్యాయపరంగా ముందుకు పోవాలని, గర్ల్స్ హాస్టల్ పనులు త్వరగా ప్రారంభించాలని , యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించాలని, విద్యార్థుల నుండి మెస్ ఛార్జీలు వసూలు చేయొద్దని , రెగ్యులర్ నియామకాలు జరగాలని, స్పోర్ట్స్ కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి స్పోర్ట్స్ పరికరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. హెల్త్ సెంటర్ లో స్టాఫ్, మెరుగైన భోజనం అందించాలని,
ఇంటిగ్రేటెడ్ కోర్సుల సర్టిఫికెట్లకు ఎటువంటి డబ్బులు తీసుకోవద్దని, రెగ్యులర్ క్లాసులు జరిగేటట్టు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్,
యూనివర్సిటి కార్యదర్శి జయంతి, నాయకులు రవీందర్, అక్షయ్, బిందు, ఆకాశ్, మోహిత్, విజయ్, నితిన్, హనుమండ్లు, రాకేష్, చందు, తరుణ్, సాయి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే.

## - 145 మంది లబ్ధిదారులకు రూ" 41,75,500 దన్ పాల్ చేతుల మీదుగా అందజేత.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 28:**



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం అర్బన్ చ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో 145 మంది లబ్ధిదారులకు రూ" 41,75,500 దన్ పాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి రావడం జరిగిందని అన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. కానీ ఇంకా చెక్కుల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందాన్ని అన్నారు దాంతో బాధితులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని పేర్కొన్నారు.రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, అప్పై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలే డిమాండ్ చేస్తానని తెలియజేశారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా రమేష్ బాబు ఎన్నిక.





## - వరుసగా మూడవసారి సారథ్య బాధ్యతలు.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 28:**

సిపిఎం జిల్లా మహా సభలలో నూతన జిల్లా కమిటీని 14 మందితో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా రమేష్ బాబు ఎన్నిక కాగా, వరుసగా మూడవసారి ఆయనకు సారథ్య బాధ్యతలు పార్టీ అప్పగించింది. కార్యదర్శి వర్గ సభ్యులుగా పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, నాగన్న లను, జిల్లా కమిటీ సభ్యులుగా యేషాల గంగాధర్, నన్నే సాబ్, జంగం గంగాధర్, సుజాత, కొండ గంగాధర్, విగ్నేష్, సురేష్, రామ్మోహన్ రావు ను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి రమేష్ బాబు సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివారాలు వెల్లడించారు. రాబోయే కాలంలో పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళనలు నిర్వహించాలని, బీడి కార్మికుల సమస్యలపై పోరాడాలని మహా సభలలో నిర్ణయించటం జరిగిందని తెలిపారు.



# పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 28:**

జిల్లా కేంద్రంలో పోలీసులు సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఫ్లాగ్‌డే ను పురస్కరించుకుని ఎల్ఐసీ చౌరస్తా నుంచి పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్(ఏఆర్) శంకర్‌నాయక్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య, టౌన్‌సీఐ శ్రీనివాస్‌రాజ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్‌కుమార్, తిరుపతి, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ బుస్సా ఆంజనేయులు, కోశాధికారి కరిపే రవీందర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతికతకు "గణితమే" మూలాధారం.




## టియు వీసీ టి. యాదగిరిరావు.

## ఘనంగా జాతీయ మాథ్స్ డే వేడుకలు 2024.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, అక్టోబర్ 28:**

శాస్త్ర సాంకేతికతకు "గణితమే" మూలాధారం అని తెలంగాణ యూనివర్సిటీ వీసీ టి. యాదగిరిరావు అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ , టెక్నాలజీ (TGCOST), సంయుక్తంగా టియులో సోమవారం జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని ఇంపాక్ట్ అఫ్ మ్యాథమెటిక్స్ ఆన్ ఆల్ఫా జనరేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ టి. యాదగిరిరావు మాట్లాడుతూ, ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త రామానుజాచార్యుల ఆవిష్కరణలు ఈ ప్రపంచానికి అద్భుత ప్రగతిని అందించాయన్నారు. గణితశాస్త్రం నూతన ఆవిష్కరణలో కీలక పాత్ర పోషిస్తూ, సమాజంలో అన్ని శాస్త్రాలను ప్రభావితం చేస్తుందన్నారు. గణిత శాస్త్ర భావనలు ప్రధానంగా శాస్త్ర సాంకేతిక, ప్రసార రంగాన్ని బలోపేతం చేసి, సమాజ పురోభివృద్ధికి దారి చూపి నాయన్నారు. సెమినార్లో కీలక ఉపన్యాసకులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి హాజరై ఆల్ఫా జనరేషన్లో గణిత శాస్త్రం అనువర్తనీయం గురించి, ట్రాఫిక్ వెయిటింగ్ టైం ను తగ్గించే క్యూయింగ్ థియరీని, సెల్ ఫోన్, ల్యాప్టాప్, కంప్యూటర్ల లో గణితశాస్త్రం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సెమినార్ లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల పోటీలను నిర్వహించినారు. పోస్టర్ ప్రజెంటేషన్లో, క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, మ్యాథమెటిక్స్ హెడ్ డిపార్ట్మెంట్, సైన్స్ డీన్, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ఆరతి, టీజీ కాస్ట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా. వాసం చంద్రశేఖర్, గణిత శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ బి శ్రీనివాస్, పద్మ, చంద్రశేఖర్, వివిధ అప్లియేటెడ్ కళాశాల మ్యాథమెటిక్స్ ఆచార్యులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా చైతన్యంతోనే లింగ నిర్ధారణ పరీక్షల కట్టడి.



**నిందితులపై విచారణ కొనసాగుతుంది.**

**డాక్టర్ సిద్ధిరాములు వద్ద పనిచేసిన వాళ్లే ఇళ్లలో పరీక్షలు.**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 28:**

ప్రజల్లో అవగాహన, చైతన్యంతోనే లింగ నిర్ధారణ పరీక్షల కట్టడి సాధ్యం అవుతుందని, నిందితులపై విచారణ కొనసాగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం తన కార్యాలయంలో డిఎంహెచ్ ఓ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 25న రెండు స్కానింగ్ మిషన్లను సీజ్ చేసిన విషయంలో నడిపి సిద్ధిరాములు, అతడి దగ్గర పనిచేసే పృథ్వీలకు నోటీసులు జారీ చేశామన్నారు. సీజ్ చేసిన ఒక మిషన్ సిద్ధిరాములు కొడుకు డాక్టర్ ప్రవీణ్ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని, మరొక మిషన్ ఎవరి పేరున ఉందో విచారణ చేస్తున్నామని తెలిపారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే ఈ మిషన్లను ఉపయోగించాల్సి ఉందని పేర్కొన్నారు. రాజంపేటలో లింగ నిర్ధారణ ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. సిద్ధిరాములు వద్ద పనిచేసిన వాళ్లే మొబైల్ టీంగా ఏర్పడి ఇళ్లలో పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. లింగ నిర్ధారణ కట్టడి విషయంలో తమ శాఖలో ఎలాంటి లోపం లేదని, ప్రజల్లో అవగాహన వస్తే తప్పా దీనిని కట్టడి చేయలేమని తెలిపారు.

గతంలో కేసులు నమోదు చేసిన సమన్విత ఆస్పత్రిని సీజ్ చేస్తే చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని రిలీజ్ చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ సుమిత్ర నాయక్, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కమల్

కమల్ హాసన్ విశిష్ట నటుడే కాదు ఒక విచిత్రమైన వ్యక్తి, మంచి కథకుడు, స్క్రీన్ ప్లే రచయిత, నిర్మాత, దర్శకుడు... అజ్ఞాత సంగీత దర్శకుడు కూడా. తను నటించే సినిమాలో ఏదో ఒక ప్రత్యేకత వుండాలని, రొటీన్ పాత్రలకు అది భిన్నంగా వుండాలని కోరుకునే వ్యక్తి. దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమ నుంచి బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ కూడా తన ప్రత్యేకతను నిలుపుకున్న ఒక మంచి నటుడు. చలన చిత్రరంగానికి ఆయన ఒక 'వసూల్ రాజా'. భారతీయుడు సినిమా రెండు వందల మిలియన్లు ఆర్జించి పెట్టిన విషయం ఈ మాటను నిజం చేసింది. నవంబర్ 7, 1954న తమిళనాడులోని రామనాథపురానికి చేరువలో వున్న పరమక్కుడి పట్టణంలో జన్మించాడు. కమల్ హాసన్ అసలు పేరు పార్థసారథి శ్రీనివాసన్. తండ్రి డి.శ్రీనివాసన్ న్యాయవాద వృత్తిలో వుండేవారు. కమల్ తల్లి రాజలక్ష్మి మంచి డ్యాన్సర్. కమల్ ప్రాథమిక విద్యాభ్యాసం పరమక్కుడిలోనే జరిగింది. తరువాత వారి కుటుంబం మద్రాసులో స్థిరపడింది. మైలాపూరులోని శాంతోం పాఠశాలలో కమల్ చదువు కొనసాగింది. 1960 అక్టోబరులో కళత్తూర్ కన్నమ్మ' సినిమాలో నటించాడు. ఆ సినిమాను తెలుగులో 'మావూరి అమ్మాయి' పేరుతో అనువదించి ఆంధ్రదేశంలో విడుదల చేయగా. తొలి ప్రయత్నంలోనే ఉత్తమ బాలనటుడుగా రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. కమల్ తల్లి రాజలక్ష్మి తంగప్పన్ వద్ద నాట్యం నేర్చుకుంటూ వుండేది. ఆ సమయంలోనే కమల్ చదువుకుంటూనే కొన్ని సినిమాలలో చిన్నచిన్న పాత్రలు పోషిస్తూ ఉండేవాడు. అలా తన తొలి వెండితెర పరిచయం 1970లో విడుదలైన శాండో చిన్నప్ప దేవర నిర్మించిన 'మాణవన్' చిత్రం లో కమల్ కుట్టి పద్మిని చేసే డ్యాన్స్ సన్నివేశంలో ఆమెతో కలిసి కనిపిస్తాడు. డ్యాన్స్ డైరెక్టర్ తంగప్పన్ నిర్మించి దర్శకత్వం వహించిన 'అన్నై వేలంకణ్ణి' సినిమాలో కాసేపు జీసస్ క్రైస్ట్‌గా కనిపిస్తాడు. కమల్ కొంతకాలం తంగప్పన్ వద్ద సహాయకుడిగా ఉంటూ డ్యాన్స్ నేర్చుకున్నారు. 1973లో ముత్తురామన్ నిర్మించిన 'కాశి యాతిరై' సినిమాలో తంగప్పన్‌కు సహాయ డ్యాన్స్ డైరెక్టర్‌గా పనిచేశాడు. అదే సంవత్సరం కె.బాలచందర్ తొలిసారి కమల్ హసన్ చేత 'సొల్లత్తాన్ నినిక్కిరేన్' అనే సినిమాలో ఒక ప్రతినాయకుడిగా ప్లేబాయ్ పాత్రను పోషింపజేశారు. తరువాత 'అరంగేట్రం' సినిమా విజయంతో హిందీలో పునర్నిర్మించిన 'ఆయినా' సినిమాలో రాజేష్ ఖన్నాతోబాటు కమల్ కూడా నటించారు. హిందీలో అతడు నటించిన తొలి చిత్రం ఇదే కావడం విశేషం. తరువాత 1974లో తమిళంలో చాలా సహాయక పాత్రలు పోషిస్తూ వచ్చాడు. వాటిలో 'గుమస్తావిన్ మగళ్', ' 'నాన్ అవనిల్లై' సినిమాలు ముఖ్యమైనవి. సేతుమాధవన్ మలయాళంలో నిర్మించిన 'కన్యాకుమారి' సినిమాలో హీరోగా నటించే అవకాశం వచ్చింది. అందులో రీటా భాదురి హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో నటనకు కమల్‌కు తొలి ఫిలింఫేర్ బహుమతి లభించింది. 1975లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అపూర్వ రాగం' (తెలుగులో తూర్పు పడమర) సినిమా హీరోగా మంచి బ్రేక్ ఇచ్చింది. రజనీకాంత్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేశాడు. ఈ సినిమాకు కమల్‌కు ఇది రెండవ ఫిలింఫేర్ బహుమతి. బాలచందర్ దర్శకత్వంలో 1976లో 'మన్మథ లీలై' అనే సినిమా లో కమల్ హీరో. ఈ సినిమాతోనే జయప్రద, వై.విజయ, హేమా చౌదరి తొలిసారి వెండితెరకు పరిచయమయ్యారు. విజయవంతమైన ఈ చిత్రాన్ని తెలుగులో 'మన్మథలీల'గా, హిందీలో 'మీఠీ మీఠీ బాతే'గా 1977లో డబ్ చేశారు. ఈ చిత్రం కమల్‌కు ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచి అతనికి హీరోగా మంచి హోదా కలిపించింది. ఈ సినిమా తరువాత వచ్చిన ముత్తురామన్ సినిమా 'ఒరు ఊథప్పు కన్ సిమిట్టిగిరదు'లో కమల్, సుజాత నటించారు. కమల్‌కు మూడవసారి ఫిలింఫేర్ బహుమతి తెచ్చిపెట్టిన చిత్రమిది. ఈ రెండు సినిమాలతో కమల్ తమిళ చిత్రరంగంలో స్థిరపడిపోయారు. తరువాత వచ్చిన మరో బాలచందర్ సినిమా 'అవర్గ' (ఇది కథ కాదు) కమల్ హాసన్ హోదాను పెంచింది. బాలచందర్ దర్శకత్వం వహించిన మరొక చిత్రం 'మూండ్రు ముడిచ్చు' (ఓ సీత కథ) కూడా మంచి హిట్టయింది. ఈ సినిమా ద్వారా శ్రీదేవి 13 ఏళ్ల ప్రాయంలో హీరోయిన్‌గా నటించింది. రజనీకాంత్ విలన్ పాత్ర పోషించాడు. భారతీరాజా దర్శకత్వం వహించిన 'పత్తినారు వయత్తినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు)లో కమల్ పోషించిన పాత్రకు ఫిలింఫేర్ అవార్డుతోబాటు తమిళనాడు రాష్ట్ర బహుమతి కూడా లభించింది. కమల్ హాసన్ కన్నడంలో బాలుమహేంద్ర నిర్మించిన 'కోకిల' సినిమాలో తొలిసారి నటించారు. అదే సంవత్సరం 'అవళ్ ఒరు తొడర్ కథై' సినిమాను 'కవిత' పేరుతో బెంగాలి భాషలో పునర్నిర్మిస్తే అందులో హీరోగా కమల్ నటించారు. కమల్ తెలుగులో నటించిన తొలి స్ట్రెయిట్ సినిమా 'అంతులేని కథ' (1976). అప్పుడే 'మన్మథలీల' డబ్బింగ్ వర్షన్ కూడా విడుదలైంది. ఈ రెండు సినిమాలు ఆంధ్ర రాష్ట్రంలో శతదినోత్సవాలు చేసుకున్నాయి. కాగా 'మరోచరిత్ర' సినిమా రెండవ స్ట్రెయిట్ చిత్రం,. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని బాలచందర్ హిందీలో 'ఏక్ దూజే కేలియే' చిత్రంగా నిర్మిస్తే ఆ సినిమా రికార్డుల మీద రికార్డులు సృష్టించింది. కమల్ హీరోగా, శ్రీదేవి హీరోయిన్‌గా 'సిగప్పు రోజాక్కళ్' సినిమాలో నటనకు నాల్గవసారి ఫిలింఫేర్ బహుమతి గెలుచుకున్నారు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెలుగులో 'సొమ్మొకడిది సోకొకడిది' పేరుతో సినిమా నిర్మించారు. అందులో కమల్ ద్విపాత్రాభినయం చేయగా ఆయన సరసన జయసుధ, రోజారమణి హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా పెద్ద మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. 1970 దశకంలో ఆరు ఫిలింఫేర్ అవార్డులు లభించాయి. 1981లో బాలచందర్ తెలుగులో 'ఆకలి రాజ్యం' సినిమా సూపర్ హిట్టయింది. కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'సాగర సంగమం' సూపర్ డూపర్ హిట్టయింది. అదే ఊపులో వచ్చిన 'స్వాతి ముత్యం' అత్యధిక మహిళా ప్రేక్షకులను ఆకట్టుకొని విజయవంతమైంది. సింగీతం శ్రీనివాసరావు కమల్‌తో సంభాషణలు లేకుండా 'పుష్పక విమానం' చిత్రాన్ని నిర్మించారు. ఆయన ప్రయోగం సఫలమైంది. విశ్వనాథ్, బాలు కలిసి కమల్‌తో 'శుభసంకల్పం' చిత్రాన్ని నిర్మిస్తే అదికూడా శతదినోత్సవం చేసుకుంది. సింగీతం దర్శకత్వం వహించిన మరొక సినిమా 'ఇంద్రుడు చంద్రుడు'. అందులో కమల్ హసన్ ద్విపాత్రాభినయం చేశారు. 'భామనే సత్యభామనే' కూడా ఆ కోవలోనిదే. కమల్ హాసన్‌కు వైవిధ్యమైన పాత్రలు పోషించడమంటే సరదా. కళ్యాణ రామన్ చిత్రంలో ఎత్తుపళ్లతో పల్లెటూరివాని పాత్రను పోషించారు. 'రాజా పార్వై' చిత్రంలో అంధ వయోలనిస్టు పాత్రలో జీవించారు..

# కలెక్టర్ అవమానించారని సిపిఎం వినూత్న నిరసన.

## - కార్యాలయం గేటుకు వినతి పత్రం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 28:**



కలెక్టర్ అవమానించే విధంగా ప్రవర్తించడాన్ని సిపిఎం నాయకులు నిరసించారు. కార్యాలయం గేటుకు వినతి పత్రం కట్టి నిరసన తెలిపారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు వెంకట్ గౌడ్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడానికి వెళ్ళారు. అయితే మెట్ల నుంచి కిందకు దింపేసి, తమను కలెక్టర్ అవమానించారని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ పోలీసు సిబ్బంది వచ్చి, కలెక్టర్ రమ్మంటున్నారని సీపీఎం నాయకులకు సర్దిచెప్పినా అందరి ముందు తమను అవమానించారని, తాము రాలేమని చెప్పడంతో సిబ్బంది వెళ్లిపోయారు. అనంతరం గేటుకు వినతిపత్రం కట్టి నిరసన తెలిపారు.

# జర్నలిస్టులకు రక్షణ కరువు


ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహిస్తుంటారు. నిర్భయంగా, నిష్పక్షపాతంగా వారు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియ చెప్పనిదే నిరంకుశ రాజ్యంగా మారే ప్రమాదం ఉంది. అయితే అనేక వత్తిడుల మధ్య నేడు జర్నలిస్టులు తమ విధులను నిర్వహించాల్సి వస్తున్నది. వారికి రక్షణ కల్పించవలసిన వ్యవస్థలే వారి పట్ల కరకుగా వ్యవహరిస్తున్నాయి. మీడియా సిబ్బందిపై జరిగిన దాడులలో 42 శాతం దాడులను చట్టాన్ని అమలు చేసే సంస్థలే చేశాయని తాజాగా ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ దాడుల బాధితులలో 28 శాతం మంది జర్నలిస్టులు మహిళలు కావడం గమనార్హం. చివరకు హత్యలకు గురవుతున్న జర్నలిస్టుల కేసుల విషయంలో కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

గత మూడు దశాబ్దాలుగా జర్నలిజం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో ఒకటిగా మారుతుందని ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. తమ పనిని నిర్వహించే క్రమంలో 1600 మంది జర్నలిస్టులు మరణించారని యునెస్కో నివేదిక తెలుపుతున్నది. యునెస్కో అంచనాల ప్రకారం కేవలం పదికి ఒక కేసులో మాత్రమే ఈ నేరాలకు బాధ్యులు చట్టం ముందు విచారణను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ చట్టం, ఇతర ఒప్పందాల ప్రకారం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను పూర్తిగా విచారించి బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడంలో దేశాలు భయంకరమైన వైఫల్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ చట్టం ప్రకారం జర్నలిస్టులపై జరిగిన దాడులపై తక్షణమే, పూర్తిగా, స్వతంత్రంగా దర్యాప్తు చేయడం, బాధ్యులను విచారించడం ప్రభుత్వాల బాధ్యత.

పలు అంతర్జాతీయ, ప్రాంతీయ మానవ హక్కుల సాధనాలు, అలాగే అనేక ఐక్యరాజ్య సమితి ప్రోటోకాల్స్, తీర్మానాలు జాతీయ ప్రభుత్వాలపై గల ఇటువంటి బాధ్యతలను స్పష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలకు ప్రభుత్వాలు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించాలని కోరుతున్నాయి. గత నవంబర్ 2022లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల ప్రతినిధులు వియన్నాలో సమావేశమై జర్నలిస్టుల భద్రతను కాపాడేందుకు తమ కట్టుబాట్లను బహిరంగంగా పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న నేరాలకు శిక్షలు లేకుండా ఉండే పరిస్థితులను పరిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. జర్నలిస్టుల భద్రత, శిక్షార్హత సమస్యపై ఐక్యరాజ్య సమితి కార్యాచరణ ప్రణాళిక 10 సంవత్సరాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సమావేశం జరిగింది. అయినా పరిస్థితులలో పెద్దగా మార్పు కనిపించడం లేదు. ప్రస్తుతం గాజా, ఉక్రెయిన్, హైతీ, ఇథియోపియా, సహేల్, యెమెన్‌లతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఘర్షణలు , సాయుధ తిరుగుబాట్లు చెలరేగుతున్నందున జర్నలిస్టుల విధి నిర్వహణ పెను సవాళ్ళతో కూడుకొంటున్నది. వారిపై జరిగే నేరాలను పరిశోధించే ప్రభుత్వ బాధ్యత ఇటువంటి ప్రాంతాలలో అదృశ్యం అవుతున్నది.

# జేఈఈ మెయిన్-2025 షెడ్యూల్ విడుదల.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 28:**




జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్-2025 షెడ్యూల్ ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సోమవారం ప్రకటించింది. మొదటి సెషన్ జనవరి 22 నుంచి 31 వరకు, రెండో సెషన్ ఏప్రిల్లో జరగనుంది. దరఖాస్తుల ప్రక్రియ అక్టోబరు 28 నుంచి నవంబరు 22 వరకు కొనసాగనుంది. పరీక్ష ఫలితాలు 2025 ఫిబ్రవరి 12న విడుదలవుతాయని ఎన్టీఏ వెల్లడించింది. అభ్యర్థులు https://jeemain.nta.ac.in/ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# గంజాయి మత్తులో పెట్రోల్ బంకుకు నిప్పు ??

**వేగుచుక్క న్యూస్: హైదరాబాద్**

కొందరు యువకులు గంజాయి మత్తులో పెట్రోల్ బంకుకు నిప్పు పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నాచారం పరిధి మల్లాపూర్లోని ఓ పెట్రోల్ బంక్లో పెట్రోల్ నింపుతుండగా కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన బంక్ సిబ్బంది వెంటనే మంటలను ఆర్పేశారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.